




RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...






సంపుటి - 1 సంచిక - 289 శుక్రవారం 15 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## కొడంగల్ నుంచే ప్రభుత్వంపై వ్యతిరేకత

**ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాదో మేమూ చూస్తాం**

**కాంగ్రెస్‌కు ఓటేసినందుకు భూములు గుంజుకుంటావా..?**

**మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**



హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నారని, రైతుల నుంచి బలవంతంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి భూములు గుంజుకుంటున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. **మిగతాది 2లో...**

# రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

## ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సిఎం రేవంత్

- గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి
- విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు
- రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం
- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు



హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. **మిగతాది 2లో...**

## మోడీకి మరో పురస్కారం

- దేశ అత్యున్నత జాతీయ అవార్డును ప్రకటించిన డొమినికా
- కరోనా వ్యాక్సిన్లు పంపినందుకు కృతజ్ఞతగా ప్రకటన



న్యూఢిల్లీ నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): భారత ప్రధాని నరేంద్రమోడీకి మరో అరుదైన గౌరవం లభించింది. ప్రధాని మోడీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. కొవిడ్ సమయంలో డొమినికాకు భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్టు తెలియజేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మోడీ విశేష కృషి చేశారని కొనియాడింది. వచ్చేవారం గయానాలో జరిగే ఇండియా కరికోమ్ సదస్సులో ఆ అవార్డును ప్రదానం చేయనున్నట్టు వెల్లడించింది. **మిగతాది 2లో...**

# ఎవనిదిరా కుట్ర...

## అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి... నిజం దమ్ము చూద్దువంటూ సవాల్

- నన్ను ఏదో కేసులో ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో
- తెలుసు: కేటీఆర్ సంచలన ట్వీట్
- ఓటేసిన పాపానికి రైతుల భూములు
- కాజేయాలనుకోవడం కుట్ర అన్న కేటీఆర్
- ఎదురు తిరిగిన పాపానికి రైతులను నడవలేకుండా
- చిత్రహింసలు ఎవరు పెట్టారని నిలదీత
- రైతుల గొంతుక అయి అరెస్టైతే గర్వపడతానన్న కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): కేటీఆర్ మరోసారి రేవంత్ రెడ్డిపైనా, కాంగ్రెస్ ప్రభుత్వంపైనా నిప్పులు చెరిగారు. లగచర్ల ఘటనలో కుట్ర జరిగిందని చెబుతుండటంపై ఆయన ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. **మిగతాది 2లో...**

# తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రెండు పార్టీలు
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం దుర్మార్గం
- ప్రధానికి స్వాగతం పలకని వారు
- మాకు పాఠాలు చెబుతారా
- మీడియా సమావేశంలో
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉండగా ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా.. అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు.

**మిగతాది 2లో...**

## తెలంగాణ గ్రూప్-4 ఫలితాలు విడుదల




హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఈరోజు ఫలితాలు వెల్లడించింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

# రాజకీయ కుట్రలో భాగంగానే నోటీసులు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు...**

**పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతానన్న చిరుమర్తి లింగయ్య**

**రాజకీయ కుట్రలో భాగంగానే నోటీసులు ఇచ్చారని ఆరోపణ**

**జిల్లాలో పని చేసిన పోలీసులతో, పోస్టింగ్ కోసం మాట్లాడి ఉండవచ్చునని వ్యాఖ్య**



హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు నోటీసులు రావడంపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పందించారు. తనకు నోటీసులు ఇచ్చారని, విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. తాను విచారణను ఎదుర్కొంటానని... పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతానని తెలిపారు. రాజకీయ కుట్రలో భాగంగానే తనకు నోటీసులు ఇచ్చినట్లుగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందునే తనకు నోటీసులు వచ్చాయన్నారు. ఈ నోటీసులపై న్యాయపోరాటం కూడా చేస్తానన్నారు. తాను జిల్లాలో పని చేసిన పోలీసు అధికారులతో మాట్లాడి ఉండవచ్చునని... అలాగే పోలీసు అధికారుల పోస్టింగుల కోసం, కార్యకర్తల అవసరాల కోసం మాట్లాడటం సహజమేనన్నారు. కాగా, ఈరోజు విచారణకు హాజరు కావాలని పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన నార్కట్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయనను విచారించనున్నారు.




## పారదర్శకంగా భూసేకరణ

- రెండు నెలల్లో లైఫ్ సైన్సెస్ పాలసీ
- ఒకే చోట కాకుండా భిన్న ప్రాంతాల్లో ఫార్మా క్లస్టర్లు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

2లో.

# ఎవనిదిరా కుట్ర...

(మొదటి పేజి తరువాయి)
'ఎవనిదిరా కుట్ర? ఏంది ఆ కుట్ర?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.'నీకు ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా? నీ అల్లుని కోసమో, అన్న కోసమో... రైతన్న నోట్లో మట్టి కొట్టడం కుట్ర కాదా? గత తొమ్మిది నెలలుగా రైతుల జీవితాలను రోడ్డుకు ఈడ్వడం కుట్ర కాదా? నీ ప్రైవేట్ సైన్యంతో తండ్రిని కొడుక్కి, బిడ్డను తల్లికి, భార్యను భర్తకి దూరం చెయ్యడం ఎవరి కుట్ర? పేద లంబాడా రైతులను బూతులు తిట్టి, బెదిరించింది ఎవరి కుట్ర? ఎవని కోసం కుట్ర? మర్లపడ (తిరగబడ్డ) రైతులు... ఎదురు తిరిగిన పాపానికి నడవలేకుండా చిత్రహింసలు పెట్టింది ఎవరి కుట్ర? 50 లక్షల బ్యాగులతో దొరికిన దొంగలకు, రైతు కష్టం కుట్రగా కాక ఎలా కనిపిస్తుంది?' అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.నన్ను ఏదో కేసులో ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసునని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. రైతుల గొంతు అయినందుకే తనను అరెస్ట్ చేస్తే అందుకు గర్వపడతానన్నారు. నీ కుట్రలకు భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని హెచ్చరించారు. 'అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి... చూద్దువుగానీ నిజానికి ఉన్న దమ్మేంటో' అని రాసుకొచ్చారు.

## నడిరోడ్డుపై తల్లీ కొడుకుల దారుణ హత్య

### పాతకక్షలతోనే హత్య చేసినట్లు ఆరోపణలు

సంగారెడ్డి,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):
జిల్లాలో గురువారం దారుణం జరిగింది. ఓ వ్యక్తి నడిరోడ్డుపైనే తల్లీకొడుకులను కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని వీరభద్రకాలనీలో ఈ ఘటన జరిగింది. బిహార్ కు చెందిన నాగరాజు అనే వ్యక్తి తల్లీకొడుకలను కత్తితో పొడిచి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు యూపీకి చెందిన సరోజాదేవి (50), అనిల్ (30)గా గుర్తించారు. కాగా, పాత గొడవలే హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు.తన రెండేళ్ల కొడుకు చావుకు వీరు కారణమని అందుకే వారిని చంపినట్లు నిందితుడు నాగరాజు చెబుతున్నట్లు తెలుస్తోంది. తన భార్యపై కూడా మృతులిద్దరూ దాడి చేసేందుకు ఇంట్లోకి వచ్చినట్లు ఆరోపించాడు. కొడుకు చనిపోయిన రెండేళ్ల తర్వాత కక్ష పెంచుకుని గురువారం కత్తితో దాడి చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదే కారణమా.?, వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా.? అని విచారిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నడిరోడ్డుపై డబుల్ మర్డర్ జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.ద

## అధికారం కోల్పోవడంతో రెచ్చగొట్టే యత్నాలు

### ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విమర్శలు



హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):
అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం అన్నారు. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా చెప్పాలని నిలదీశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం.. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం అని భట్టి విక్రమార్క అన్నారు.

## పారదర్శకంగా భూసేకరణ

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):
పరిశ్రమల కోసం భూసేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు.రాష్ట్రంలో రెండు నెలల్లో లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ రంగంలో రాష్ట్రంలో కంపెనీలు నెలకొల్పేందుకు ముందుకొచ్చే సంస్థలకు భూ కేటాయింపు, ప్రోత్సాహకాలకు సంబంధించిన విధానాన్ని ఈ పాలసీలో వెల్లడిస్తామని చెప్పారు.మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో గురువారం ఫార్మా, లైఫ్‌సైన్సెస్ రంగంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒకే చోట కాకుండా పలు ప్రాంతాల్లో ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పది నెలల్లో రాష్ట్రంలో రూ.35,820 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని చెప్పారు. 141 దేశీయ, బహుళజాతి కంపెనీలు ఔషధ టీకాలు, లైఫ్ సైన్సెస్, పరిశోధన రంగాల్లో పనులు ప్రారంభించాయని వెల్లడించారు.ఇవన్నీ పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభిస్తే 51,086 మందికి ప్రత్యక్షంగా, లక్షన్నర మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. ఫార్మా రంగంలో ఆసియాలోనే మూడో పెద్ద కంపెనీ అయిన టకెడా లైఫ్ సైన్సెస్ హైదరాబాద్‌లోని బయోలాజికల్- ఈ (బీఈ)తో కలిసి ఏటా ఐదుకోట్ల డెంగ్యూ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుందని, వీటిని ప్రపంచమంతా ఎగుమతి చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, లైఫ్ సైన్సెస్ విభాగం డైరెక్టర్ శక్తి నాగప్పన్, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి మరో పురస్కారం

(మొదటి పేజి తరువాయి)
నవంబరు 19 నుంచి 21 మధ్య ఈ సదస్సు జరుగుతుంది. " 2021 ఫిబ్రవరిన ప్రధాని మోడీ డొమినికా కు 70 వేల కొవిడ్ వ్యాక్సిన్ డోసులను పంపించారు. ఆ అపురూప కానుక వల్ల మేం మా పొరుగుదేశాలకు అండగా నిలవగలిగాం. అంతేకాదు, ప్రధాని మోడీ నేతృత్వంలో ఆరోగ్యం, విద్య, ఐటీ రంగంలో భారత్ మాకు మద్దతు అందిస్తోంది. భారత్ మాకు గొప్ప భాగస్వామి. అందుకే ఆ దేశ ప్రదానిని మా అత్యున్నత పురస్కారంతో సత్కరించాలని నిర్ణయించాం" అని డొమినికా ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

# తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

(మొదటి పేజి తరువాయి)
కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని.. దాన్ని వెలికితీయడం కష్టతరమైన పక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం పక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే ప్రారంభమైంది

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ



అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు.


మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతీమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. మా ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

# రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

(మొదటి పేజి తరువాయి)
టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి.



హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం



పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా మీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ మీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు.. మీతో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్లతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్లలో రైతుల తిరుగుబాటుపై మావోయిస్టులు సంచలన లేఖ

హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):
వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో దాడి ఘటనపై మావోయిస్టులు సంచలన లేఖ విడుదల చేశారు. అందులో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న విధ్వసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనో బాధ్యత రాహిత్యం వలనో జరుగుతున్నది కాదు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా కమీషన్ల కోసం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తోందని ఆరోపించింది. అందులో భాగమే ఈ ప్రజా ఉద్యమాలు, ప్రజల తిరుగుబాటు అని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇక, కొడంగల్ లో ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ప్రజలు చేసిన తిరుగుబాటును, రైతుల ఉద్యమాన్ని



నీరుగార్చేందుకు రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నంపాలక వర్గాలు చేస్తున్నాయని వెల్లడించింది. ప్రజలారా, తెలంగాణ బుద్ధిజీవులారా, మేధావులారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక అప్రజాస్వామిక పాశవిక పాలనను ఖండించండి అని మావోయిస్టుల ఆ లేఖలో ప్రస్తావించారు. అక్రమ కట్టడాలు, మూసీ నది ప్రక్షాళన పేర్లతో మధ్య తరగతి, పేద ప్రజలపై హైడ్రా కొనసాగిస్తున్న అనాగరిక బుల్డోజర్ దాడులను వ్యతిరేకించండి అని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని విధ్వసం చేస్తున్నా.. నేవి రాడార్ స్టేషన్ ను, కొడంగల్ ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేపట్టండి అంటూ మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## తెలుగుదేశం సభ్యత్వ నమోదు



ఖమ్మం, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా, కోర్ట్ ఆవరణలో గురువారం ఖమ్మం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గురువారం తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, గుత్తా సీతయ్య, వడ్డం విజయ్, గుండ పిన్ని నాగేశ్వరావు, తెలుగు దేశం పార్టీ లీగల్ సెల్ నాయకులు గొల్లపూడి రామారావు, తోటకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

## పశువుల వైద్యాధికారిగా యం. డి అనస్ బాధ్యతలు



ఖమ్మం, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండల పశువుల వైద్యశాల వైద్యాధికారిగా గురువారం యం.డి అనస్ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు పశువులకు సంబంధించిన ఏ అనారోగ్య సమస్యలు ఎదురైనా, పశువులను స్థానిక పశువుల వైద్యశాలకు తీసుకువచ్చి వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. మండల పరిధిలోని పశు వులకు వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉంటారని వైద్యాధికారి అన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**- చెన్నారావుపేట పిఎసిఎస్ మాజి వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి**



చెన్నారావుపేట, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): ఎంపీపీఎస్ తిమ్మరాయినిపహాడ్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. చెన్నారావుపేట పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తల్లిదండ్రులు తొగరు విజయా, గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం అందించిన ఆర్థిక సహకారంతో మంద నరేష్ విద్యార్థులకు ఆట వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగోతు శౌరీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత, కొమ్ముల కిరణ్, మినుముల నరేష్, మొలుగూరి బాను, మహమ్మద్ రజాక్, మోతే ఈశ్వర్ గ్రామ యువకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ఫీజ్ చెల్లించిన సోషల్ వర్కర్



వైరా, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో షేక్ లతీఫ్ సోషల్ వర్కర్ గురువారం జడ్పీఎస్ఎస్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించారు. 2025 మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు చెల్లించవలసిన పరీక్ష ఫీజు 3000 రూపాయలు ప్రధాన ఉపాధ్యాయులు సూర్య కుమారికి అందజేశారు. మార్చి నెలలో జరిగే ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను పరీక్షా కేంద్రానికి తీసుకువెళ్లి తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చలి వేంద్రాల ఏర్పాటు విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లి తీసుకురావడమే కాకుండా దాదాపు మండల పరిధిలోని 200 మంది గర్భిణులను హాస్పటర్ తీసుకెళ్ళి, తీసుకురావడం ఇలా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల విద్యార్థులు వారిని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

# పారదర్శకంగా గ్రూప్- 3 పరీక్షల నిర్వహణ

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - 87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు**

**- గ్రూప్ -3 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):**

ఖమ్మం జిల్లాలో గ్రూప్స్-3 పరీక్షలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక ఎస్.బి.ఐ.టి. కళాశాలలో గ్రూప్ -3 పరీక్షలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, శాఖాధికారులు, ఇన్విజిలేటర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 17న, ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న, ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రశ్న పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నవంబర్ 16న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ సూపరింటెండెంట్ క్షేత్ర సందర్శన చేసి, క్షుణ్ణంగా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ పరిస్థితి, కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల గేటు వద్ద ఒక గడియారం ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలలో ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన ఫ్రిస్కింగ్ స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఫ్రిస్కింగ్ సిబ్బందికి శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చూసుకునేలా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకు అందేలా చూడాలని అన్నారు. గ్రూప్-3 పరీక్షల ప్రశ్న పత్రాలను అభ్యర్థులకు ఉదయం 9-55, మధ్యాహ్నం 2-55 అందించాలని అన్నారు. పరీక్ష సమయం ముగిసిన తర్వాత పెన్ డౌన్ బెల్ మోగుతుందని, దాని తర్వాత ఏమి రాసిన అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్కార్ట్ లేకుండా ప్రశ్నాపత్రాలు వస్తే పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తీసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నాపత్రాల తరలింపు ఉండాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవోలు రూట్ అధికారులుగా వ్యవహరిస్తారని అన్నారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలను ఏ దశలోనూ తేలిగ్గా తీసుకోవద్దని, అన్ని విధాల జాగ్రత్తలు తీసుకొని, అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, ఎస్.బి.ఐ.టి. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రాజ్ కుమార్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, విజయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి బావిభరత పౌరులు

**- చెన్నారావుపేట ఎంపీడీఓ శ్రీవాణి**



చెన్నారావుపేట, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): నేటి బాలలే రేపటి బావిభారతరానికి పౌరులని నెహ్రూ చెప్పిన మాటలను విద్యార్థులకు మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి శ్రీవాణి గుర్తుకు చేశారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో ప్రపంచ బాలల దినోత్సవన్ని పురస్కరించుకుని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహ్మద్ మైనుద్దీన్ ఆదేశాల మేరకు నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్మెట యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ అధికారి మెట్టుపల్లి జ్యోతి అధ్యక్షత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ శ్రీవాణి మాట్లాడుతూ బాలల అభివృద్ధికి లభించే నాణ్యమైన ఆహారం, ఆరోగ్యం, విద్య, వైద్యం, వినోదం, కుటుంబ జీవనం వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది. భారదేశంలో రాజ్యగం చట్టాల ద్వారా బాలలకు ప్రత్యేక రక్షణలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కలాం ఫౌండేషన్ చైర్మన్ భాషిమియా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో పిల్లలపై ఒత్తిడి, వేధింపులు, దౌర్జన్యంలు, నిర్లక్ష్యం, అక్రమ రవాణా, వెట్టిచాకిరి, లాంటివి ఆందోళన కలిగిస్తూన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు పాఠశాలలు అభివృద్ధికి నావంతు సహకారం అందిస్తానని తెలిపారు. హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఆర్గనైజేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్మెట యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి గ్రామం నుండి యువత ముందుండాలన్నారు. భారత దేశం అభివృద్ధిలో దూసుకెళ్తున్నప్పడికి బాలల హక్కుల రక్షణలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. విద్య అభివృద్ధికి కీలకమైన విద్య హక్కు చట్టాన్ని తీసుకొచ్చారు. అయినప్పటికీ ఎంతో మంది పిల్లలు విద్యకు దూరంగానే ఉన్నారు. దీంతో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ పెరుగుతున్నాయన్నారు. కస్తూరిభా గాంధీ పాఠశాల స్పెషలాఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మాట్లాడుతూ బాలల దినోత్స వం పురస్కరించుకుని నెహ్రూ నేటి బాలలలే రేపటి భావితరాలకు పునాదులు అని అన్నారు బాలల యొక్క హక్కులు , చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో మంది విద్యార్థులు విద్యాంభ్యసి స్తున్నారు. పేదరికాన్ని పక్కన పెట్టి విద్యలో ముందంజలో ఉన్నారు. పేద విద్యార్థుల ప్రభుత్వ పాటశాలల్లో చేర్పించి, విద్యార్థుల భవిష్యత్తుకు పునాదుల వేయాలని అన్నారు. అనంతరం క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ ఉపాధ్యక్షులు అశోక్, ఉపాధ్యాయిలు పల్లవి, రాజ్యలక్ష్మి, యశోద, తేజస్విని రజిని సుజాత, కవిత, పిఈటిలు, నరసింహస్వామి, మంజుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యుమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**: వైద్యాధికారి డాక్టర్ సరోజ**



చెన్నారావుపేట, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): చిన్న పిల్లలకు న్యుమోనియా వ్యాధి వ్యాప్తి చెందకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. గురువారం ఆయుష్మన్ ఆరోగ్య శివిర్, సాన్స్ కార్యక్రమంలో భాగంగా సూరిపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా చంటి బిడ్డలకు చల్లని ఆహార పదార్థాలు, చల్లని పానీయాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. చలికాలం ఉదయం సాయంత్రం గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరుగకుండ చూడాలన్నారు. కాచి వడపోసిన నీటిని తాగించాలని అన్నారు. బయటకు వెళ్ళే సమయంలో మాస్కు కానీ తెల్లని చేతి రుమాలు మూతికి ముక్కుకి కట్టాలని సూచించారు. పిల్లలు దగ్గు, జ్వరం, ఆయాసంతో బాధ పడితే వెంటనే వైద్యున్ని సంప్రదించి చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కీర్య, రెండవ ఏఎన్ఎం సుధారాణి, అంగన్వాడి టీచర్లు స్వరూప, నిర్మల, సాంబలక్ష్మి, పులమ్మ, ఆశా కార్యకర్తలు కరుణ, హైమ, అరుణ, శ్రీలత పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో తప్పిన ప్రమాదం

**- విద్యుత్ షాక్ కు గురైన దంపతులు**



రాయపర్తి, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): కొనుగోలు కేంద్రం వద్ద రైతుకు విద్యుత్ షాక్ తగిలిన ఘటన రాయపర్తి మండలం జేతురాం తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రైతు కుటుంబానికి చెందిన గుగులోతు లీలా బాలరాజు దంపతులు గ్రామంలోని ఐకేపీ దాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు తూర్పార పడుతుండగా ప్రమాదవశాత్తు బాలరాజుకు విద్యుత్ షాక్ తగిలింది. భర్త బాలరాజును కాపాడే క్రమంలో భార్య లీలకు కరెంట్ షాక్ తగలడంతో అసస్వతకు గురయ్యారు. అది గమనించిన స్థానికులు హుటా హుటిన మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి బాధితులను పరామర్శించారు. వారి వెంట మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పదవ జోనల్ క్రీడోత్సవాలు

**- విజేతలకు బహుమతులు అందజేత**



రాయపర్తి, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గత నాలుగు రోజులుగా జరిగిన పదవ జోనల్ స్థాయి క్రిడోత్సవాలు ముగిశాయి. గురువారం క్రీడల్లో రాణించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ విభాగం, పాఠశాల కళాశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన ఉప్పరపల్లి విద్యార్థి హరిప్రియ

### - సత్కరించిన ప్రముఖ కవి అందెశ్రీ



చెన్నారావుపేట, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వచన కవితల పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ, తరగతి విద్యార్థి కల్లెపు హరిప్రియ ద్వితీయ బహుమతి సాధించారు.
గైడ్ టీచరుగా ఉప్పరపల్లి ఆంగ్ల ఉపాధ్యాయురాలు కొండి మాధవి వ్యవహరించారు. వీరిద్దరిని హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గురువారం జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవి అందెశ్రీ, తెలంగాణ సాహిత్య నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్ అలేఖ్య పుంజాల నగదు బహుమతి, సర్టిఫికెట్, జ్ఞాపికతో సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి వచన కవితల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కళ్ళెపు హరిప్రియను గైడ్ టీచర్ కొండి మాధవిని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న అభినందించారు.

## రవీంద్రచారి మృతి పార్టీకి తీరని లోటు

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ నెంబర్ కంచర్ల రవీంద్ర చారి ప్రమాదవశాత్తు గుండె పోటుతో మృతి చెందారు. గురువారం సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సీనియర్ నాయకులు రవీంద్ర చారి లేకపోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి వెంట బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బిసి సెల్ అధ్యక్షులు చెవ్వు కాశి నాథం, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు జాజు నాయక్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డి.ఆర్డి.ఓ.పీ.డి కౌసల్యా దేవి



రాయపర్తి, నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి.ఆర్డి.ఓ.పీ.డి కౌసల్యా దేవి సందర్శించారు. గురువారం మండలంలోని రాయపర్తి, రాగన్న గూడెం, పెరికేడు గ్రామాల్లోని ఐ.కె.పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు ధాన్యం తప్పకుండా ప్యాడి క్లీనర్ ద్వారా క్లీన్ చేయాలని, దానికి రైతులందరూ సహకరించాలని అన్నారు. సెంటర్ నిర్వాహకులు మాచర్ వచ్చిన ధాన్యం వెంటనే కాంటాలు వేసి, మిల్లుకు పంపించాలని సూచించారు. వారి వెంట డీ.పీ.ఎం భవాని, సీ.సీ.లు యాదగిరి, దేవేంద్ర వి.వో.ఏలు యాకయ్య, హసీనా, నవల తదితరులు పాల్గొన్నారు.

## మేమే పర్యవేక్షిస్తాం..

### ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించండి హెచ్ఎండీఏ, సర్కారుకు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) పరిధిలోని చెరువులు, జల వనరులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులు గుర్తించాలని, ఆక్రమణలను తొలగించి, అభివృద్ధి చేయాలని హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. మొత్తం చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసే వరకు ఈ వ్యవహారాన్ని తామే పర్యవేక్షిస్తామని, ఇందుకు ప్రత్యేకంగా సుమోటోగా పిటిషన్ నమోదు చేయాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది. గచ్చిబౌలిలోని రామమ్మ కుంటను ఆక్రమించి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌మెంట్ (ఎన్ఐటీహెచ్ఎం) భవనం నిర్మించారని హ్యూమన్‌రైట్స్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ సెల్ అనే సంస్థ 2023లో హైకోర్టులో పిల్ దాఖలు చేసింది. జూలై 24న ఈ పిటిషన్ విచారణ సందర్భంగా గతంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న అన్ని జలవనరుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తిస్తూ ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా గురువారం ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రీనివాసరావు




ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం, హెచ్ఎండీఏ తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శ్రీధర్‌రెడ్డి వాదించారు. నవంబరు 14 నాటికి 464 చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు. మరో 3,068 చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వడానికి మూడు నెలల గడువు ఇవ్వాలని కోరారు.

# శుభ యోగం

# కార్తీక పౌర్ణమి



ఈసారి కార్తీక పౌర్ణమి నాడు అరుదైన శుభ సంఘటనల కలయిక జరుగుతోంది. గ్రహాల సంయోగంతో అనేక రాజయోగాల నడుమ కార్తీక పౌర్ణమి వచ్చింది. ఈరోజు పూజ, సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించుకునేందుకు శుభ ముహూర్తాల గురించి ఇక్కడ తెలుసుకోండి.
కార్తీక పౌర్ణమి పూజకు శుభ ముహూర్తం
కార్తీక పౌర్ణమి పూజకు శుభ ముహూర్తం
కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి చాలా విశిష్టమైనది. ఈరోజు గంగాస్నానం ఆచరిస్తారు. ఈ ఏడాది కార్తీక పౌర్ణమి నవంబర్ 15 శుక్రవారం జరుపుకుంటారు. దేవ్ దీపావళి కూడా ఈ రోజునే జరుపుకుంటారు. అందువల్ల కార్తీక పూర్ణిమ అత్యంత పవిత్రమైన రోజులలో ఒకటిగా పరిగణిస్తారు. ఈ రోజున ఉపవాసం, పూజలు, దానధర్మాలు మరియు గంగాస్నానానికి విశేష ప్రాముఖ్యత ఉంది.
శుభ యోగాలతో కార్తీక పౌర్ణమి
కార్తీక పూర్ణిమ, దేవతల దీపావళి నాడు అనేక శుభ యోగాలు ఏర్పడుతున్నాయి. ఈసారి కార్తీక పూర్ణిమ నాడు చంద్రుడు మేష రాశిలో ఉంటాడు. కుజుడు, చంద్రుడు పరస్పరం నాలుగో దశమంలో ఉండటం వల్ల కూడా ధనయోగం ఏర్పడుతుంది. చంద్రుడు, బృహస్పతి మధ్య ద్విద్వాష్ యోగం వల్ల సన్న యోగం కూడా ఏర్పడుతుంది. శని దేవుడు తన మూల త్రికోణ రాశిలో ఉన్నాడు. అందుకే శశ రాజయోగం కూడా ఏర్పడుతోంది.

**నవంబర్ 14,(జర్నలిస్ట్ వార్త):**

### పూజకు శుభ సమయం

కార్తీక పౌర్ణమి రోజు స్నానం, దానం, పూజకు అధిక ప్రాముఖ్యత ఉంటుంది. స్నానం చేసేందుకు ఉదయం 4.58 గంటల నుంచి 5. 51 వరకు మంచి ముహూర్తం ఉందని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఈరోజు సత్యనారాయణ పూజ చేసుకునేందుకు ఉదయం 6.44 గంటల నుంచి 10.45 వరకు ముహూర్తం ఉంది. పౌర్ణమి తిథి గడియలు నవంబర్ 15 ఉదయం 6.19 గంటల నుంచి మరుసటి రోజు నవంబర్ 16 తెల్లవారుజాము 2.58 వరకు ఉంటుంది. ఉదయ తిథి ప్రకారం నవంబర్ 15 కార్తీక పౌర్ణమి జరుపుకుంటారు. ఈరోజు ఆలయంలో నెయ్యి దీపం దానం చేయడం వల్ల అనంతమైన పుణ్యఫలం లభిస్తుంది.

### పౌర్ణమి వేళ గిరి ప్రదక్షిణం

శివం పంచభూతాత్మకం..పంచభూతాల స్వరూపుడైన శివుడు లింగరూపంలో వెలసిన 5 ప్రదేశాలే పంచభూతలింగాలు. వాటిలో ఒకటి అరుణాచలం. ఇక్కడ విశిష్టత ఏంటంటే దేవుడు కొండపై కాదు కొండే దేవుడిగా వెలసిన క్షేత్రం ఇది. ఇక్కడ శంకరుడు అగ్నిలింగంగా కొలువయ్యాడు. అగ్నితత్వానికి నిదర్శనంగా అరుణాచలం కొండ ఎర్రగా కనిపిస్తుంది. ఈ క్షేత్రంలో గిరిప్రదిక్షిణ చేస్తే సాక్షాత్తూ పరమేశ్వరుడి చుట్టూ తిరిగినట్టే. అయితే కొండచుట్టూ ప్రదక్షిణం చేయడం వల్ల ఈ మార్గంలో చాలా ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వాటిలో 44 ప్రధానమైన ప్రదేశాలున్నాయి. ఇవన్నీ చూసుకుంటూ గిరిప్రదక్షిణ చేస్తే అద్భుతమైన ఫలితం పొందుతారు.



### భద్ర ప్రభావం ఎలా ఉంటుంది?

పంచాంగం ప్రకారం ఈ రోజున భద్రుడు ఉదయం 06:44 నుండి సాయంత్రం 04:37 వరకు ఉంటుంది. నవంబర్ 15వ తేదీ మధ్యాహ్నం 03:17 గంటల వరకు చంద్రుడు మేష రాశిలో ఉండి ఆ తర్వాత వృషభ రాశిలోకి ప్రవేశిస్తాడు. నమ్మకాల ప్రకారం చంద్రుడు కర్కాటకం, సింహం, కుంభం లేదా మీనంలో ఉన్నప్పుడు భద్ర భూమిపై నివసిస్తుందని భావిస్తారు. అటువంటి పరిస్థితిలో భూమిపై భద్ర నివాసం చెల్లదు, ఎటువంటి ప్రభావం ఉండదు.

### గంగా స్నానం ప్రాముఖ్యత

కార్తీక పౌర్ణమి నాడు శ్రీమహావిష్ణువు తన మత్స్యావతారంలో దర్శనమిచ్చాడు. హిందూ మతంలో ఈ రోజుకి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున ప్రజలు ఉపవాసం, పూజలు, దానం చేస్తారు. అదే సమయంలో కార్తీక పూర్ణిమ నాడు గంగలో స్నానం చేయడం, పుణ్యనదుల్లో దానం చేయడం వల్ల అనంతమైన పుణ్యఫలితాలు లభిస్తాయి.

### దేవతల దీపావళి ఎందుకు జరుపుకుంటారు?


కార్తీక మాసం పౌర్ణమి రోజున ప్రదోష కాలంలో కూడా దేవతల దీపావళి పండుగ జరుపుకుంటారు. ఈ రోజున శివుడు త్రిపురాసురుడిని సంహరించాడు. అందుకే దేవతలు స్వర్గంలో దీపాలు వెలిగించారు. ఈ రోజున దేవతలు భూమిపైకి వస్తారని నమ్ముతారు. వారికి స్వాగతం పలికేందుకు నేలపై దీపాలు వెలిగిస్తారు. పవిత్ర నదుల తీరాలు దీపాలతో ప్రకాశిస్తాయి. వారణాసిలో దేవతల దీపావళికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.

### కార్తీక పౌర్ణమి శివకేశవులిద్దరికీ ప్రత్యేకం

ఉభయ క్షేత్రాల్లో పంచాక్షరీ, అష్టాక్షరీ జపాలు
కార్తీక పౌర్ణమి వేళ శైవ, వైష్ణవ క్షేత్రాలు పంచాక్షరి, అష్టాక్షరి మంత్రాల తో మారుమోగిపోతుంటాయి. ఆలయ ప్రాంగణంలో ఆకాశంలో నక్షత్రాల్లో దీపాలు మిణుకుమిణుకు మంటాయి. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి భక్తులంతా ఆలయాల దగ్గర బారులుతీరుతారు. 365 వత్తులు వెలిగిస్తారు. దీపాన్ని ప్రాణానికి ప్రతీకగా చెబుతారు. జీవాత్మకే కాదు పరమాత్మకి కూడా ప్రతిరూపం దీపం. అందుకే ఏ శుభకార్యం తలపెట్టినా ముందుగా దీపం వెలిగిస్తారు. దేవుడిని పూజించేందుకు ముందు ఆ భగవంతుడికి ప్రతిరూపమైన దీపాన్ని ఆరాధిస్తారు. షోడశోపచారాల్లో ఇది మొదటిది. అన్ని ఉపచారాలు చేయలేక పోయినా కనీసం దీపం, ధూపం, నైవేద్యం తప్పనిసరిగా అనుసరిస్తారు. మట్టి ప్రమిదలో దీపారాధన చేసినా మంచిదే. మూడు వత్తులను నూనెలో తడిపి అగ్నితో వెలిగించిన ఈ దీపం మూడు లోకాల చీకట్లను పోగొట్టుగాక. నరకం నుంచి రక్షించే ఈ దీపానికి , భగవంతుడికి ప్రతిరూపం అయిన ఈ జ్యోతికి భక్తితో నమస్కరిస్తున్నా అని అర్థం. మూడు వత్తులు ఎందుకంటే అవి మూడు లోకాలకి, సత్త్వ, రజ, తమో గుణాలకి ..మూడు కాలాలకి సంకేతం. ఎన్నో విశిష్టతలకు నెలవైన ఈ దీపానికి కార్తీకమాసంలో మరింత ప్రాధాన్యత ఉంది. నిత్యం దీపం వెలిగించేటప్పుడు మూడు అడ్డ వత్తులు లేదా బొడ్డు వత్తులు చేసి వెలిగిస్తారు. పూజలు, నోముల సమయంలో అయిదు పోగులు, 9 పోగులు, కమల వత్తులు ఇలా వివిధ రకాల దీపాలు వినియోగిస్తారు. ఇంత విశిష్టత ఉన్న దీపాన్ని నిత్యం వెలిగించలేకపోయిన వారు కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులు వెలిగిస్తే ఏడాదంతా దీపం పెట్టిన ఫలితం లభిస్తుందని కార్తీకపురాణంలో ఉంది.
తమస్సును పోగొడుతుంది కాబట్టే... తమసోమా జ్యోతిర్గమయా అని ప్రార్థిస్తారు. అజ్ఞానాన్ని పోగొట్టి అంధకారాన్ని తొలగించే ఈ జ్ఞానం అనే దీపాన్ని కార్తీకమాసంలో వెలిగిస్తే విశేష ఫలితం ఉంటుంది ముఖ్యంగా కృత్తికా నక్షత్రంలో పౌర్ణమి ఘడియలు ఉంటాయి కాబట్టే కార్తీకం అనే పేరొచ్చింది. కృత్తిక అగ్ని సంబంధిత నక్షత్రం. అగ్నికి సూక్ష్మ రూపం దీపం..అందుకే ప్రత్యక్ష దైవాల్లో ఒకటైన అగ్నిని ఆరాధించడమే ఆంతర్యం. అగ్ని రూపంలో ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేయడమే దీపం. ఏ ఇంట్లో నిత్యం దీపం వెలుగుతుందో ఈ ఇంట ఈతిబాధలకు తావుండదు, ప్రతికూల శక్తులు అడుగుపెట్టలేవు. ఇక ఏడాది మొత్తం కుదరని వారు ఆ ఫలితాన్ని పొందడం కోసమే కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపాన్ని వెలిగిస్తారు 365 వత్తుల దీపాన్ని శివాలయం, వైష్ణవ ఆలయంలో వెలిగించవచ్చు..అవకాశం లేకపోతే ఇంట్లో తులసి మొక్క దగ్గర వెలిగించి నమస్కరించవచ్చు. పౌర్ణమి ఘడియలు ఉన్న సమయంలో దీపం వెలిగిస్తే సరిపోతుంది. పున్నమి కాంతుల్లో వెలిగిస్తే ఇంకా శుభం..

### అష్టదిక్పాలకులు

**అధిపతులుగా 8** శివలింగాలు.. 8 నందులు ఉన్నాయి. ఆలయ ప్రధాన గోపురం రెండో ప్రాకారంలో బ్రహ్మతీర్థం నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభించాలి...గోపురం కింద శక్తి గణపతిని దర్శించుకుని బ్రహ్మతీర్థంలో నీళ్లు తలపై చల్లుకుని...బ్రహ్మలింగానికి నమస్కరించాక ప్రదక్షిణ మొదలవుతుంది...ఈ క్షేత్రానికి అధిపతి రాహువు.. ఇక్కడ స్వామిని దర్శించుకుంటే దుష్టగ్రహబాధలు తొలగిపోయి కీర్తి ప్రతిష్టలు వస్తాయని భక్తుల విశ్వాసం.



# రౌడీ బాయ్.. శ్రీలీలతో భారీ కాంబినేషన్



## వీడి.12తో ప్రేక్షకుల ముందుకు..?

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న సినిమా 'వీడి12'. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. 2025 సమ్మర్‌లో రిలీజ్ కానున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రిలీజైన ఓ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అందరిని తెగ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే మూవీ టీమ్ అప్డేట్స్‌తో హైప్ క్రియేట్ చేయాలనీ భావిస్తోంది. అయితే ఈ చిత్ర మేకర్స్ చేసిన ప్లాన్‌కి మీ మైండ్ బ్లైండ్ కావాల్సిందే. ఇంతకీ ఈ మూవీ మేకర్స్ ఎం ప్లాన్ చేశారంటే.. ఈ సినిమా టైటిల్ కూడా ఇంకా రివీల్ కాకపోవడంతో మేకర్స్ టైటిల్ టీజర్‌ని విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ టీజర్‌కి గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణని వాయిస్ ఓవర్ ఇచ్చేందుకు సంప్రదించారట మేకర్స్. దీనికి ఆయన కూడా సానుకూలంగా స్పందించారట. దీంతో రౌడీ బాయ్ ప్లస్ గాడ్ ఆఫ్ మాసెస్ కాంబినేషన్‌లో టీజర్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి అంటున్నారు ఫ్యాన్స్. 'మళ్ళీ రావా', 'జెర్సీ' వంటి సినిమాలతో ఫీల్ గుడ్ ఎమోషనల్ సినిమాలు అందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సారి యాక్షన్ జోనర్ లోకి షిఫ్ట్ అయ్యాడు. ఈ సినిమా పోస్టర్ చూస్తేనే తెలిసిపోతుంది. ఇక విజయ్ దేవరకొండ కూడా ఈ సినిమాపై ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడు. ఇది మంచి కంబ్యాక్ ఫిల్మ్ కాబోతుందని విశ్లేషకుల మాట. ఈ గ్యాప్‌లో గౌతమ్ మరో చిన్న ప్రాజెక్ట్ తో థియేటర్ల ముందుకి రానున్నాడు. నూతన నటీనటులతో 'మ్యాజిక్' అనే సరికొత్త చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ చివర్లో తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ.. వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందించనుండటం విశేషం.



# అమిర్‌ఖాన్‌ను కలవనున్న దిల్‌రాజ్
# భారీ ప్రాజెక్టుకు ప్లాన్

టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు హిందీలో పలు సినిమాలు తెరకెక్కించాడని తెలిసిందే. అంతేకాదు ఇటీవలే బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్‌ను కలిసి ఓ ప్రాజెక్ట్ చేసే విషయమై చర్చించినట్టు వార్తలు తెరపైకి వచ్చాయి. టాలీవుడ్ లీడింగ్ డైరెక్టర్ వంశీపైడిపల్లి ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. కాగా వంశీపైడిపల్లి ఇటీవలే అమీర్ ఖాన్‌కు సినిమా లైన్‌ను వినిపించగా.. ఎక్జయిట్ అయిన అమీర్ ఖాన్ పూర్తి స్క్రిప్ట్‌తో రావాలని సూచించాడట. తాజాగా దీనికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. వంశీపైడిపల్లి స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశాడని.. త్వరలోనే దిల్ రాజుతో కలిసి ముంబైలో అమీర్‌ఖాన్‌ను కలువబోతున్నాడని బీటౌన్ సర్కిల్‌తోపాటు టాలీవుడ్‌లో వార్త ఒకటి హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఈ ప్రాజెక్టు ఒకే అయితే మాత్రం దిల్ రాజు హోం బ్యానర్‌లో వంశీపైడిపల్లి- అమీర్ ఖాన్ కాంబోలో రాబోయే భారీ డీల్ అని చెప్పక తప్పదు. మరి ఈ క్రేజీ ప్రాజెక్టుపై రాబోయే రోజుల్లో అధికారిక ప్రకటన ఏదైనా వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. ఇంతకీ దిల్ రాజు ఎలాంటి సినిమా ప్లాన్ చేశాడోనని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

# 18 ఏళ్ల తర్వాత మళ్లీ రమణ గోగుల!




2006లో లక్ష్మి చిత్రం కోసం వెంకీ మామాతో కలిసి పనిచేసిన రమణ గోగుల విక్టరీ వెంకటేశ్, యువ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న మూడో చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. కాగా, ఈ చిత్రానికి సంబంధించిన ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ను చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ వీడియో అప్ డేట్ లో దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియా, గీత రచయిత భాస్కరభట్ల కనిపిస్తారు. ఇందులో ఓ స్పెషల్ సాంగ్ ను ప్లాన్ చేశామని, అయితే రెగ్యులర్ సింగర్లతో కాకుండా, ప్రత్యేకమైన గాత్రం కలిగిన సింగర్ (రమణ గోగుల)తో పాడిస్తే బాగుంటుందని అనిల్ రావిపూడి చెప్పగా... ఆయన వస్తాడా? అని భీమ్స్ సందేహం వ్యక్తం చేయగా.... వెంటపడితే వస్తాడు అని అనిల్ రావిపూడి బదులిచ్చాడు. వెంటనే భీమ్స్ సిసిరోలియో తన ఫోన్ నుంచి వెటరన్ మ్యూజిక్ డైరెక్టర్ రమణ గోగులకు ఫోన్ చేయడం, రమణ గోగుల కార్లో రికార్డింగ్ స్టూడియోకు రావడం ఈ వీడియోలో చూడొచ్చు. 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలోని ఆ స్పెషల్ సాంగ్ ను రమణ గోగుల ఆలపించినట్టు కూడా చిత్రబృందం తమ వీడియోలో చూపించింది. రమణ గోగుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రేమంటే ఇదేరా, తమ్ముడు, బద్రి, యువరాజు, జానీ, లక్ష్మీ, అన్నవరం, యోగి వంటి సూపర్ హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. ఇక, వెంకటేశ్ తో రమణగోగుల చేసిన 'లక్ష్మీ' చిత్రం కూడా మ్యూజికల్ హిట్టయింది. ఈ చిత్రం 2006లో వచ్చింది.మళ్లీ ఇన్నాళ్లకు, అంటే 18 ఏళ్ల తర్వాత వెంకీ మామా, రమణ గోగుల ఓ చిత్రానికి పనిచేస్తున్నారు. దీని గురించి చిత్రబృందం ప్రత్యేకంగా ప్రస్తావించింది. భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ ట్యూన్ ఇచ్చాడని, ఈ స్పెషల్ సాంగ్ ను వెరీ స్పెషల్ సింగర్ రమణ గోగుల ఆలపిస్తున్నాడని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తన ట్వీట్ లో వెల్లడించింది. త్వరలోనే తమ చిత్రం నుంచి మొదటి సింగిల్ రిలీజ్ కానుందని తెలిపింది. రమణ గోగుల మంచి మ్యూజిక్ డైరెక్టరే కాదు, మంచి సింగర్ కూడా. ముఖ్యంగా పవన్ కల్యాణ్ కు ఆయన పాడిన పాటలు అప్పట్లో కుర్రకారును ఓ ఊపు ఊపేశాయి.

# బ్రేకప్ వల్ల డిప్రేషన్‌లోకి వెళ్లిపోయా : రాశీఖన్నా

కెరీర్ ఆరంభంలో దక్షిణాదిలో ఓ వెలుగువెలిగింది పంజాబీ భామ రాశీఖన్నా. 'థాంక్యూ' సినిమా తర్వాత టాలీవుడ్‌లో కాస్త బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం 'తెలుసు కదా' అనే చిత్రంలో నటిస్తున్నది. హిందీలో ఆమె నటించిన 'ది సబర్మతీ రిపోర్ట్' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. గుజరాత్ గోద్రా రైలు దహనం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది రాశీఖన్నా. గతంలో తాను ప్రేమలో ఉన్నానని, అనుకోని కారణాల వల్ల బ్రేకప్ అయిందని తన విఫల ప్రేమను తలచుకొని భావోద్వేగానికి గురైంది. రాశీఖన్నా మాట్లాడుతూ 'నేను చాలా సున్నిత మనస్కురాలిని. కొన్నేళ్ల క్రిందట ఓ వ్యక్తిని గాఢంగా ప్రేమించాను. కానీ దురదృష్టవశాత్తు మేమిద్దరం విడిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో చాలా బాధపడ్డాను. కొన్ని నెలల పాటు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. ఆ తర్వాత ధైర్యాన్ని కూడగట్టుకొని కెరీర్ మీద దృష్టి పెట్టాను. నా శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మద్దతు వల్ల ఆ క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడ్డా' అని చెప్పింది. అ యితే తనతో ప్రేమాయణం నడిపిన వ్యక్తి గురించి ఎలాంటి వివరాలను వెల్లడించలేదు రాశీఖన్నా. దాంతో సదరు వ్యక్తి ఎవరోనని అభిమానులు ఆరా తీస్తున్నారు. రంజన్ చందేల్ దర్శకత్వం వహించిన 'ది సబర్మతీ రిపోర్ట్' ఈ నెల 15న విడుదల కానుంది.



## తెలుగు జాతిపై అనుచిత వ్యాఖ్యల కేసు..
# నటి కస్తూరి బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన మద్రాస్ హైకోర్టు



తెలుగు జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నటి కస్తూరికి బెయిలు ఇచ్చేందుకు మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. నటి దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్‌ను గురువారం జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం కొట్టివేసింది. ఈ నెల 3న చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో కస్తూరి మాట్లాడుతూ.. తమిళ రాజులకు సేవ చేసుకునేందుకు వచ్చిన వారే తెలుగువారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 300 ఏళ్ల క్రితం ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు ఇప్పుడు తమది తమిళ జాతి అంటుంటే, మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ ద్రవిడ సిద్ధాంత వాదులను పరోక్షంగా ప్రశ్నించారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండటంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని కస్తూరి ఆరోపించారు.తన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తడంతో కస్తూరి క్షమాపణలు తెలిపారు. కొంతమందిని ఉద్దేశించి మాత్రమే తానా వ్యాఖ్యలు చేశానని, తెలుగు ప్రజలను ఉద్దేశించి కాదని వివరణ ఇచ్చారు. ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన తెలుగు సంఘాలు, ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నై ఎగ్మోర్‌లో ఉన్న తెలుగు సంస్థ ఫిర్యాదు మేరకు కస్తూరిపై నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో కస్తూరికి సమన్లు ఇచ్చేందుకు వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆమెకు ఫోన్ చేశారు. ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉండడంతో ఆమె పరారీలో ఉన్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆమె తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు కోసం కస్తూరి హైకోర్టును ఆశ్రయించారు.

# 'రాబిన్‌హుడ్' టీజర్.. హై-ఫై ఇళ్ల టార్గెట్

యంగ్ హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల కాంబినేషన్ లో తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ అండ్ హీస్ట్ కామెడీ "రాబిన్‌హుడ్". 'భీష్మ' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై అందరిలో మంచి అంచనాలే ఉన్నాయి. ఇందులో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. ఆల్రెడీ ఈ సినిమా నుంచి వచ్చిన క్యారెక్టర్ పోస్టర్లు, గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీ టీజర్ ను మేకర్స్ తాజాగా విడుదల చేసారు. "ఆగని హై-ఫై ఇళ్లల్లో చోరీలు.. ఇంతమంది దాచుకున్న హనీని దోచుకుపోతున్న హనీ సింగ్ ఎవరు?" అంటూ న్యూస్ రీడర్స్ స్టైల్ చెప్పే పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది. హై-ఫై ఇళ్లను టార్గెట్ గా చేసుకుని, రకరకాల వేషాలు వేసుకొని దోపిడీలు చేసే మోడరన్ రాబిన్‌హుడ్‌గా నితిన్ పరిచయం చేయబడ్డాడు. అతన్ని పట్టుకోడానికి ప్రయత్నించే పోలీస్ ఆఫీసర్ గా మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కనిపించారు. "రాబిన్ హుడ్ కి పర్టిక్యులర్ జెండా అజెండాలు ఏమీ లేవు.. డబ్బు కోసం వాడు ఎవడికైనా ఎదురెళ్తాడు" అంటూ నితిన్ పాత్ర స్వభావాన్ని వెల్లడించారు. అతను ధనవంతురాలైన, పవర్ ఫుల్ ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ ఉన్న శ్రీలీలను చూసి ప్రేమలో పడతాడు. అయితే శ్రీలీలను చూసి నితిన్ ఎగ్జైట్ అవుతున్నాడు కానీ, ఆమె కుటుంబంలో ప్రమాదకరమైన విలన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. రాబరీలు చేసుకునే రాబిన్ హుడ్ జీవితం, ప్రేమలో పడిన తర్వాత మరింత ప్రమాదకరంగా మారినట్లు టీజర్ లో చూపించారు. %ూశ్రీంశీ =ఝుం% - బిగ్ బాస్ 8 : ఫ్యామిలీ మెసేజ్ లతో కంటెస్టెంట్స్ ఆట మార్చుతారా..? నితిన్ రాబిన్‌హుడ్ పాత్రలో, విభిన్నమైన లుక్స్ లో డైనమిక్ పెర్ఫార్మెన్స్ అందించాడు. ఓవైపు దోపిడీలు చేస్తూనే, మరోవైపు "ఆల్ ఇండియన్స్ ఆర్ మై బ్రదర్స్ అండ్ సిస్టర్స్.. నా కంట్రీకి వచ్చి నా ఫ్యామిలీనే ఇబ్బంది పెడతార్రా.. యూ బ్లడీ ఫారినర్స్" అంటూ రౌడీలను చితక్కొడుతూ దేశభక్తిని చూపిస్తున్నాడు. చివర్లో అరబ్ షేక్‌గా కనిపించి ఆకట్టుకున్నాడు. అరబ్ షేక్ గెటప్ లో ఎందుకు ఉన్నావని పోలీసులు ప్రశ్నిస్తే, పంజాబీ అయితేనే పంజాబీ డ్రెస్ వేసుకోవాలా? అంటూ నితిన్ లాజిక్స్ మాట్లాడటం నవ్వు తెప్పిస్తుంది.

